**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12-06-2018.**

## <u>వరకట్న వేధింపుల కేసులో నిందితునకు జరిమాన మరియు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ 2012వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.615/2012 సెక్షన్ 498-ఎ ఐ.పి.సి మరియు 4,5,6 ఆఫ్ డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్** కేసులో నిందితుడైన కృష్ణలంకకు చెందిన ఓలేటి వెంకట సుబ్బారావు(74)కు ఈ రోజు అనగా ది.12.06.2018న 2వ ఆదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టువారు నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, కృష్ణలంకకు చెందిన ఓలేటి అరుణ(61)కు విజయవాడ, ఎ.పి.ఎస్.ఇ.బి. సిటీ సెంట్రల్ నందు ఇద్యోగం చేస్తున్న ఓలేటి వెంకట సుబ్బారావుతో ది.28.06.1967లో పెద్ద తిరుపతిలో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వీరిద్దరికి ఇద్దరు ఆడపిల్లలు మరియు ఒక మగ పిల్లవాడు సంతానం, పిల్లలకు వివాహాలు జరిగి వారు ఎవరి బ్రతుకుతు వారు బ్రతుకుతున్నారు. ఫిర్యాది అయిన ఓలేటి అరుణకు తన తల్లి దండ్రులు పసుపు కుంకుమ క్రింద ఇచ్చిన బంగారం మరియు నగదుతో తన భర్త కృష్ణలంకలో ఒక ఇంటిన కొన్నాడు. వివాహము జరికిన తరువాత కొంత కాలం బాగానే చూచుకుని తరువాత నుండి తను గవర్నమెంటు ఉద్యోగినని నాకు బోలెడంత కట్నం వచ్చేదని, తన తల్లి దండ్రుల నుండి అదనపు కట్నం తీసుకుని రమ్మని తన భర్త అయిన ఓలేటి వెంకట సుబ్బా రావు తనను శారీరకంగాను, మానసికంగాను వేదిస్తున్నట్లు ఇచ్చిన ఫిర్యదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.సత్యన్నారాయణ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన ఓలేటి వెంకట సుబ్బారావు(74)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున (అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్) శ్రీమతి ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, సి.ఎమ్.ఎస్ హెచ్.సి శ్రీ ఎమ్.కోటిరెడ్డి, నలుగురు సాక్షులను ప్రవేశ పెట్టగా వారిని విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, ది.12.06.2018న 2వ ఆదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టువారు నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విధించడం జరిగింది.

---xx---